# అడల్ట్స్ ఓన్లీ కథ



# బహుమతి

ఆమె పాదాల శోభను ఇనుమడింపజేస్తున్న వెండి పట్టీలను సుతారంగా స్పృశించాడతను. అతని చేయి తగిలి వెండి పట్టీలు సున్నితంగా చప్పుడు చేశాయి. ఆమె హృదయం ఝుల్లుమంది.

అతని దృష్టి గోరింటాకుతో ఎర్రగా పండిన ఆమె చేతులపై పడింది. నవ వధువు అరచేతులను విశాలంగా చేసి గోరింటాకు అందాలను తిలకించాడు. ఇష్టంగా ఆమె చేతులను చెంపలకు ఆనించుకున్నాడు.

సిగ్గుతో ముఖం కొద్దిగా పక్కకు తిప్పుకుంది. ఆమె చేతులు ఇంకా అతని చెంపలపై అలాగే వున్నాయి. కాంక్షగా ఆమె చేతులను పట్టుకుని ముందుకు లాగాడతను. మధురోహలు హృదయాన్ని ముంచెత్తగా అతని ఒడిలో వాలిపోయిందామె.

అతని చేతులు ఆమెలో ప్రణయ రాగాన్ని పలికిస్తున్నాయి.

అతను నోటితో చెప్పలేని మాటలను చేతలతో వ్యక్తం చేస్తున్నాడు. ఆమె మనసులోని భావాలను కళ్లు వ్యక్తం చేస్తున్నాయి.

**అరుణ**

★ ★ ★

చదువుతున్న పుస్తకాన్ని విసుగ్గా పక్కన పడేసింది సుధ.

బాధగా అనిపిస్తోంది.


ఆమె చూపులు టీపాయ్ మీద ఉన్న మేగజైన్ మీదికి మళ్లాయి.

కథకు అనుగుణంగా ఆర్టిస్టు వేసిన బొమ్మ కనిపించింది. అరమోడ్పు కన్నులతో చూస్తున్న స్త్రీకి చేరువగా పురుషుడు ఉన్న బొమ్మ అది!

స్త్రీ పురుషుల మధ్య వుండే బంధాన్ని గురించి ఇలాంటి వర్ణనలు, కథలు రాయవలసిన అవసరమేముంది?

ఎంతో గొప్ప వ్యక్తిగా ఊహించుకున్న రచయిత ఇలాంటి రచనలు చేయడమేమిటి?

**శృంగార కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన రచన**



శృంగార రచనలు సమాజాన్ని పక్కదారి పట్టించే అవకాశముంది. ఏమాశించి రచయితలు ఈ విధమైన కథలు రాస్తున్నారు? ఏమాశించి పబ్లిషర్లు ఈ కథలను ముద్రిస్తున్నారు? కేవలం డబ్బు కోసమేనా?

సమాజాన్ని పట్టిపీడిస్తున్న ఎన్నో సమస్యలుండగా రాయడానికి మరేమీ లేనట్టు ఈ శృంగార కథలెందుకు?

ఆలోచిస్తూ కళ్లు మూసుకుంది సుధ.

ఆరోజు ఆఫీసుకు సెలవు దినం. భార్యాభర్తలిద్దరూ మార్నింగ్ వాక్‌కు వెళ్లారు. తిరిగి వచ్చేటప్పుడు న్యూస్ స్టాండ్ వద్ద ఆగి వీక్లీ తీసుకున్నాడు హరి. ఆరోజే మార్కెట్‌లోకి వచ్చింది పుస్తకం.

ఇంటికి వచ్చాక వీక్లీ తిరగేసి కథ చదివాడు. ఎదురుగా కుర్చీలో కూర్చున్న భార్యవైపు చూశాడు. పేపర్ చదువుతోందామె.

''ఇందులో నేను రాసిన కథ పడింది. చదువు..'' నవ్వుతూ పుస్తకం అందించాడు.

సంతోషంగా నవ్వింది. భర్త రాసిన కథ చదవసాగింది.

అతను స్నానానికి వెళ్లాడు.

శృంగార ప్రధానమైన కథ. కొద్దిగా చదివి విసుగ్గా, బాధగా అనిపించి మేగజైన్ పక్కన పడేసింది.

సుధ పెళ్లయి దాదాపు రెండేళ్లు కావస్తోంది. ఈ నెలలోనే వారి పెళ్లి రోజు.

గుంటూరులో అతని ఉద్యోగం.

పెళ్లయి భర్త ఇంట్లో కాలు పెట్టిన రెండు రోజుల తర్వాత కాని ఆమెకు తెలియలేదు అతను చక్కటి రచయిత అని.

కొత్త ఇంట్లో తెల్లవారుజామున మెలకువ వచ్చింది సుధకు. లేచి చూస్తే శ్రద్ధగా రాసుకుంటున్న భర్త కనిపించాడు. ఆశ్చర్యంగా దగ్గరకు వెళ్లింది.

తలెత్తి ఆమె వైపు చూసి నవ్వాడు.

అతని ఏకాగ్రతకు భంగం కలిగించకుండా నిశ్శబ్దంగా అక్కడి నుంచి వెళ్లిపోయింది.

చాలాసేపు నిర్విరామంగా రాస్తూనే వున్నాడతను.

అలసటగా అనిపించి టైమ్ చూశాడు. ఉదయం ఆరు గంటలైంది. లేచి స్నానం చేశాడు.

అతని అలసట మాయమైంది.

భార్య వేడిగా ఇచ్చిన కాఫీ తాగాడు.

''ఏమిటి రాస్తున్నారు?'' అడిగింది అతను కాఫీ తాగాక.

భార్య వంక చూసి అల్లరిగా నవ్వాడు.

''రాయలన్న మూడ్ వచ్చింది రాత్రి. తెల్లవారే వరకు ఆ కోరిక వాయిదా వేశాను. ఎదురుగా కొత్త పెళ్లికూతురివి నువ్వు కనిపిస్తుంటే నిన్ను ఒంటరిగా వదిలేసి రాసుకుంటూ కూర్చోవడం పూలిష్‌గా అనిపించింది. అందుకే రాత్రి నీతో ఆనందంగా గడిపి తెల్లవారుజామున మూడు గంటలకు లేచి రాశాను'' అన్నాడు.

భర్త మాటలకు అందంగా సిగ్గు పడింది.

ముగ్ధుడై చూశాడతను.

ఇంటర్మీడియెట్ వరకు మాత్రమే చదివినప్పటికీ న్యూస్‌పేపర్ చదివే మంచి అలవాటు వుందామెకు. పేపర్ పైపైన తిరగేయకుండా ఇష్టంగా, శ్రద్ధగా చదువుతుంది.


సంపాదకీయంతో పాటు పలువురు నిపుణులైన రచయితలు నిర్వహించే కాలమ్‌లు ఆసక్తిగా చదువుతుంది. అందువల్ల పలు అంశాలపై ఆమెకు చక్కటి అవగాహన ఏర్పడింది.

రెగ్యులర్‌గా పేపర్ చదవడంతో పాటు అడపాదడపా వీక్లీలు కూడా చదువుతుంది.

''మీరు రచయిత అని నాకు తెలియదు'' సంభ్రమంగా భర్త వైపు చూస్తోంది.

## మమతా ఔట్-ఇలియానా ఇన్!

సిద్ధార్థ హీరోగా ఎమ్మెస్ రాజు నిర్మిస్తున్న 'ఆట' సినిమాలో హీరోయిన్‌గా మలయాళ భామ 'మమతా మోహన్‌దాస్' అని ముందు ప్రకటించారు. కానీ తాజా పరిణామాలు చెబుతున్న దాన్ని బట్టి మమతా బదులు ఇలియానాని నాయికగా ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమాకి దర్శకుడి విషయంలోనూ ఇలాగే జరిగింది. ముందుగా హరీష్ శంకర్‌ని డైరెక్టరుగా అనుకున్నారు. కానీ వి.ఎన్.ఆదిత్య ఇప్పుడు డైరెక్ట్ చేస్తున్నాడు. అలాగే హీరోయిన్ కూడా మారింది. సిద్ధార్థ-ఇలియానా కాంబినేషన్ అంటే జనాల్లో క్రేజ్ పెరగడం ఖాయం.



ఆమె కళ్లలో ఆశ్చర్యం, సంతోషం ఏకకాలంలో కనిపిస్తున్నాయి.

''నా పూర్తి పేరుతో రాయను. పొడి అక్షరాలతో హరి అనే పేరుతో రాస్తాను. అందుకే ఈ విషయం ఎవరికీ తెలియదు. నేను రచయితను అని చెప్పుకోవాలన్న ఆరాటం నాకు లేదు. అల్మైరాలో నా రచనల బైండింగ్స్ వున్నాయి. నీకు చదవాలన్న ఆసక్తి వుంటే చదువు. కానీ ఒక షరతు అమ్మాయ్! చదివిన తర్వాత మళ్లీ జాగ్రత్తగా అల్మైరాలో యథాస్థానంలో పెట్టాలి'' అన్నాడు నవ్వుతూ.

త్వరత్వరగా వంట చేసింది. భర్త బ్యాంక్‌కు వెళ్లాక పుస్తకాల అల్మైరా వైపు నడిచింది.

రచనలు నీట్‌గా బైండ్ చేయించాడు హరి. వివిధ అంశాలపై స్పందించి అనేక రచనలు చేశాడతను. రెండు దిన పత్రికల ఆదివారం అనుబంధంలో అతను రాసిన కవర్ పేజీ కథనాలు అనేకం వెలువడ్డాయి. వాటిని రెండు బైండ్స్‌గా తయారు చేయించాడు.

వివిధ రంగాల్లో విశేషంగా కృషి చేసిన కొందరిని ఇంటర్వ్యూ చేశాడు. అవి విడిగా మరో పుస్తకంలో వున్నాయి.

కథలు రాయడంలో సైతం అతనికి చక్కటి

ప్రతిభ వుందని మరో బైండ్ పుస్తకం తీసి చూశాక ఆమెకు అర్థమైంది.

సమాజంలోని వాస్తవ సంఘటనలను ఆధారంగా తీసుకుని కళ్లకు కట్టినట్టుగా వర్ణిస్తూ భర్త కథలు రాసిన తీరు ఆమెకు బాగా నచ్చింది.

అతను రాసిన వాటిలో కొన్ని కథలు, కథనాలు గతంలో తాను చదివినట్టు జ్ఞాపకం వచ్చింది.

సుధకు థ్రిల్లింగ్‌గా వుంది తన భర్త చక్కటి రచయిత అని తెలిసినందుకు.

పబ్లిసిటీ కోసం పాకులాడకుండా తాను రచయితను అని పదిమందిలోను గొప్పగా చెప్పుకోకుండా, గుర్తింపు లభించాలన్న కీర్తికాంక్ష లేకుండా సాధారణంగా జీవనం గడుపుతున్న అతన్ని తలచుకుంటే ఆమెకు ఇంకా సంతోషంగా వుంది.

సాయంత్రం అతను బ్యాంక్ నుంచి వచ్చే వరకు పుస్తకాలు చదువుతూనే వుంది.

భర్త ఇంటికి రావడంతోనే ఆనందంతో చుట్టేసింది.

''నాకెంత సంతోషంగా వుందో తెలుసా? చూడడానికి అత్యంత సాధారణంగా కనిపించే మీలో ఇంత మంచి రచయిత వున్నాడని నాకు తెలియదు''

సుధ మాటలకు నవ్వొచ్చింది అతనికి. చిరునవ్వుతో సమాధానం చెప్పాడు.

''రాయాలన్న తపన నాలో వుంది. ఆ తృష్ణ తీర్చుకునేందుకు ఎన్నో రాత్రిళ్లు నిద్రకు దూరమై రాస్తూ గడిపాను కూడా! రాయడంలో నాకు ఆనందం కలుగుతుంది. అందుకే రాస్తాను'' అన్నాడు.

భర్త మీద గౌరవం రెట్టింపైంది సుధకు.

''ఇన్నాళ్లు రాత్రి పూట మేలుకుని ఉండి రాసేవాణ్ణి. ఇప్పుడు నా జీవితంలోకి నువ్వు వచ్చావు. పెళ్లయ్యాక రాత్రివేళ కూర్చుని రాసుకుంటూ తీయని అనుభూతులను పోగొట్టుకోవడం నాకిష్టంలేదు. అందుకే ఇప్పుడు తెల్లవారుజామున రాస్తున్నాను'' అన్నాడు ఆమె కళ్లలోకి ఇష్టంగా చూస్తూ.

సుధ పెదవులపై చిరునవ్వు తొంగి చూసింది.

అతనికి మరో ధ్యాస వుండదు. ప్రభుత్వ రంగ బ్యాంక్‌లో ఉద్యోగం. ఉదయం తొమ్మిదిన్నరకు బయల్దేరి వెళతాడు. సాయంత్రం ఐదు వరకు బ్యాంక్‌లో సిన్సియర్‌గా పనిచేస్తాడు. బ్యాంక్ నుంచి నేరుగా ఇంటికి వస్తాడు. స్నానం చేసి భార్యతో మాట్లాడుతూ కాసేపు ఉల్లాసంగా గడుపుతాడు. న్యూస్ పేపర్లు, మేగజైన్లు చదువుతాడు శ్రద్ధగా. అవసరమైతే ఇంట్లోనే ఉన్న ఇంటర్నెట్ చూస్తూ గడుపుతాడు.

రాత్రి ఏడున్నరకు భోజనం చేస్తారు. తొమ్మిది గంటలకు ఇంట్లో ట్యూబ్లైట్లన్నీ బంద్!

తెల్లవారుజామున మూడు గంటలకు నిద్ర లేస్తాడు హరి. అప్పటినుంచి ఓ మూడు గంటలపాటు రచనా వ్యాసంగంలో గడుపుతాడు. రాయడం ముగించి స్నానం చేస్తాడు. వంటగదిలోకి వెళ్లి భార్యతో సరదాగా కబుర్లు చెబుతూ అల్లరి చేసి ఆమెను మురిపిస్తూ ఇంటి పనుల్లో సహాయం చేస్తాడు. ఈమధ్య రెగ్యులర్‌గా మార్నింగ్ వాక్‌కు వెళుతున్నారు ఇద్దరూ.

అతని సహచర్యంలో రోజులు, నెలలు క్షణాల్లా గడిచిపోతున్నాయి సుధకు.

పెళ్లికి ముందు అతను రాసిన కథలు ఎలాంటివో ఆ ఇంటికి వచ్చిన తొలి దినాల్లోనే చదివిందామె. చక్కటి కథావస్తువు తీసుకుని ఆసక్తికరంగా కథను మలచడంలో అతను సిద్ధహస్తుడు. పెళ్లయ్యాక భర్త రాసిన కథల్లో కొన్ని శృంగార వర్ణనలు చోటు చేసుకోవడం ఆమెకు ఒకింత బాధను కలిగించింది.

ఇప్పుడు అతను రాసిన అలాంటి కథను చదువుతూ మధ్యలో ఆపేసి విసుగ్గా పుస్తకం టీపాయ్ మీద పడేసింది సుధ.

స్నానం చేసి ధ్యానంలో పావుగంట గడిపాడు హరి. హాల్‌లోకి వచ్చాడు.

''కథ బావుందా?'' అడిగాడు ఆమె పక్కన కూర్చుంటూ.

''ఊహూ! చదవలేదు. కొద్దిగా చదివాక బాధగా అనిపించింది. అందుకే పక్కన పడేశాను'' అంది.

''ఎందుకు?'' ఆశ్చర్యంగా అడిగాడు. భార్య ఆ మాట అంటుందని ఊహించలేకపోయాడు. తన రచనలను ఆమెకు ముందుగా చూపించే అలవాటు లేదతనికి. ప్రచురణ అయిన తర్వాత చూపుతాడు. ఆమె ఎన్నడూ అతని రచనల విషయంలో జోక్యం చేసుకోదు. తన వల్ల అతని రచనా వ్యాసంగానికి ఆటంకం కలగకుండా జాగ్రత్త పడుతుంది. అంతే!

తన మనసులోని ఫీలింగ్స్ ఫ్రాంక్‌గా చెప్పింది.

''ఆదివారం అనుబంధంలో మీరు రాసే ప్రత్యేక కథనాలు, కొన్ని ఇంటర్వ్యూలు బావుంటాయి. ఒప్పుకుంటాను. గతంలో రాసిన కథలు బావున్నాయి. అంగీకరిస్తాను. కానీ ఈమధ్య కాలంలో మీరు రాసిన నాలుగైదు కథలు నాకు ఎంతమాత్రం నచ్చలేదు'' నిర్మొహమాటంగా అంది.

అతని ముఖం చిన్నబోయింది. అద్భుతంగా రాసినందుకు భార్య మెచ్చుకుంటుందనుకుంటే ఇలా అంటుందేమిటి? అనుకున్నాడు.

కొద్ది క్షణాలు ఆలోచించాడు. ఆమె ఎందుకు

## అదే మంచిది!

**కరీనాకపూర్‌తో కలిసి నటించడానికి అభిషేక్ బచ్చన్ అంత సుముఖత ప్రదర్శించడట. కారణం ఏంటో తెలుసా! కొంత కాలం క్రితం కరీనా అభిషేక్ కుటుంబం గురించి ఏదో తెలీని ఆవేశంలో వంకరగా వాగిందట. అది ఆ నోటా ఈ నోటా పాకి అభిషేక్ చెవుల వరకూ చేరిందిట. దాంతో ఎలాంటి గొడవా పడకుండా, కలిసి నటించడం మానేస్తే సరి అనే నిర్ణయానికి అభి వచ్చాడని అతని సన్నిహితుల ఉవాచ.**



అలా మాట్లాడిందో అతనికి అర్థమైంది.

''కథలో ఒకింత శృంగార వర్ణన చోటు చేసుకోవడం నీకు నచ్చలేదు కదూ!'' అడిగాడు.

అవునన్నట్లు తలూపింది.

అతని ముఖంలో చిరునవ్వు కదలాడింది.

''శృంగారం అనేది నవరసాల్లో ఒకటి. శృంగారం ప్రకృతిలో, మన జీవితంలో ఒక భాగం. రచనల్లో శృంగారం అనేది ఉండొచ్చు. తప్పు కాదు. కానీ మితిమీరకూడదు. పాఠకులను అలరించే విధంగా ఉండాలి కానీ జుగుప్సగా వుండకూడదు. చదివే వారికి హాయిగా, మధురంగా అనిపించాలి కానీ ఉద్రేకాన్ని కలిగించకూడదు. శృంగారం సక్రమమైనదై ఉండాలి. అంటే భార్యాభర్తల మధ్య మాత్రమే ఉండాలి. అందులో ఇద్దరూ అనుభూతి చెందాలి. స్త్రీల అంగాంగ వర్ణన చేసి వారిని కించపరిచే విధంగా వుండకూడదు. భార్యాభర్తల మధ్య ముగ్ధమనోహరంగా, సున్నితంగా సాగే శృంగారాన్ని గురించి నేను వర్ణిస్తాను. పాఠకులను అలరించే విధంగా రాస్తాను కానీ జుగుప్స కలిగించే విధంగాను, మనసుకు ఉద్రేకం కలిగే విధంగాను రాయను. కథ మొత్తం చదవకుండా విసుగనిపించి మధ్యలో ఆపేశానని చెప్పావు. పుట్టుకతో మూగవారైన స్త్రీ పురుషులు వివాహబంధంతో ఏకమయ్యాక వారి తొలి సమాగమం గురించి రాసిన శృంగార వర్ణన అది'' అన్నాడు.

భర్త ఇచ్చిన వివరణ ఆమెకు సంతృప్తిని కలిగించింది. విసుగు మాయమైంది.

''నా మాటలతో మిమ్మల్ని బాధ పెట్టాను కదూ! సారీ'' అంది మనస్ఫూర్తిగా.

''ఇలా మాట్లాడి మంచి పని చేశావు. మొహమాటంతో మెచ్చుకోకుండా మనసులో వున్న మాట నిర్భయంగా చెప్పావు. నువ్వు అలా మాట్లాడడం వల్ల ఇంత వివరంగా చెప్పే అవకాశం నాకు కలిగింది. అందుకు నేను కృతజ్ఞతలు చెప్పాలి. మన పెళ్లికి ముందు శృంగారం గురించి రాయడానికి ప్రయత్నించాను కానీ రాయలేకపోయాను. ఎలా రాయాలో ఇప్పుడు తెలిసింది'' అతని కళ్లలో అల్లరి తొంగి చూసింది.

మరో రెండు నిమిషాల తర్వాత అతను లేచి వంట గదిలోకి వెళ్లాడు.

టీపాయ్ మీద ఉన్న వీక్లీ తీసుకుని భర్త రాసిన కథ మళ్లీ మొదటి నుంచి పూర్తిగా చదివింది.

నిజంగానే బావుంది కథ.

మాటలతో మనసులోని భావాలు వ్యక్తం చేయలేకపోయినప్పటికీ సున్నితమైన చేష్టలతో భావాన్ని పలికిస్తూ శృంగార రసం బుధిలో తేలియాడిన నవ వధూవరుల గురించి రాసిన కథ అది.

కథ నిజంగానే ఉద్రేకపరచలేదు. లలిత లలితంగా ఆహ్లాదకరంగా సాగింది. అరగంట క్రితం కథ కొద్దిగా చదివి ఒకింత కోపంతో, బాధతో మధ్యలో ఆపేసింది. కానీ నిజంగా బావుంది కథ.

''బాగా రాశారు'' భర్తను మెచ్చుకుంది డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుంటూ.

నవ్వాడతను.

ఇడ్లీలో అల్లం పచ్చడి నంజుకుని తిన్నారు ఇద్దరూ.

వారు టిఫిన్ తిని లేవబోతుండగా పల్లె నుంచి ఆమె అమ్మ, నాన్న వచ్చారు. వైద్య సదుపాయం లేని మారుమూల కుగ్రామం వారిది.

తల్లిదండ్రులను చూడగానే సుధ ముఖం ఆనందంతో వెలిగిపోయింది.

కూతుర్ని తృప్తిగా చూసుకుంటూ తాము తెచ్చిన పిండి వంటలను బయటకు తీసింది సుధ తల్లి.

ఇంటి దగ్గర పాడిపశువుల ఆలనాపాలనా చూడాలంటూ ఆమె తండ్రి ఆరోజు మధ్యాహ్నం తిరిగి ఊరికి వెళ్లాడు.

మూడు వారాల తర్వాత-

హాస్పిటల్‌లో అలసటగా బెడ్ మీద పడుకుని వుంది సుధ. పక్కన ఉయ్యాలలో పాపాయి నిద్రపోతోంది. ఆరోజు తెల్లవారుజామున పుట్టింది పాప.

గదిలోకి వచ్చిన అల్లుడ్ని చూడగానే లేచి బయటకు వెళ్లింది అత్తగారు.

పాపాయిని సంతోషంగా చూసి తల తిప్పి భార్య వైపు చూశాడు. ఆమె ముఖంలో వింత కాంతి.

అతని చేతిలో మేగజైన్ వుంది.

''నేను రాసిన శృంగార కథకు మొదటి బహుమతి వచ్చింది. పది రోజుల క్రితం ఎడిటర్‌గారు ఫోన్ చేసి చెప్పారు. పబ్లిష్ అయిన తర్వాత సర్‌ప్రయిజ్‌గా నీకు చూపిద్దామనుకున్నాను. ఈరోజే వీక్లీ మార్కెట్‌లోకి వచ్చింది'' పుస్తకంలో తాను రాసిన కథ చూపించాడు.

సంతోషంగా నవ్వింది సుధ.


''అసలైన బహుమతి ఈరోజు నాకు దక్కింది. నువ్వు నాకిచ్చిన అపురూపమైన బహుమతి మన పాపాయి. ఈవేళ మన పెళ్లి రోజు. ఇక నుంచి మన పెళ్లి రోజును, పాపాయి పుట్టిన రోజును ఒకేసారి జరుపుకుంటాము కదూ'' ఆనందంగా అన్నాడు.

ఉయలలోని పాపాయి సన్నగా ఏడుస్తోంది.

మాతృత్వం భావన ముప్పిరిగొనగా ఆరాటంగా పాప వైపు చూసింది సుధ.

మరుక్షణంలో ఆమె తల్లి, అతని తల్లి లోపలికి వచ్చారు. అతని తల్లి పాపాయిని ఎత్తుకుని సంబరపడుతూ కోడలి పక్కన పడుకోబెట్టింది.

☆



## వివాదాల్లో కొత్త 'షోలే'

**నాటి 'షోలే'ని రామ్‌గోపాల్ వర్మ పునర్నిర్మిస్తానని చెప్పిందగ్గర్నించీ ఏదో ఒక వివాదం వస్తూనే వుంది. మొత్తానికి అన్ని సన్నాహాలు పూర్తి చేసుకుని ఇటీవలే షూటింగ్ ఆరంభమైంది. కానీ ఈ సినిమాని తీసే హక్కు వర్మకి లేదని పాత షోలే నిర్మాత సిప్పీ మనవడు కోర్టులో కేసు వేశాడనేది తాజా వార్త. పాత సినిమాలో ఒక హీరోగా నటించిన అమితాబ్ కొత్త షోలేలో విలన్ గబ్బర్ సింగ్‌గా నటించడం విశేషం అయితే సంజీవ్ కుమార్ పాత్రని మలయాళ స్టార్ మోహన్‌లాల్ పోషిస్తున్నాడు. మరి కేసుల్లోంచి బయటపడి కొత్త 'షోలే' ఎప్పటికి పూర్తవుతుందో!**